క్లుప్తంగా

బీద మస్తాన్‌రావుని కలిసిన వరికూటి



బీద మస్తాన్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వరికూటి

టంగుటూరు: రాజ్యసభ సభ్యుడు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ బీద మస్తాన్‌రావుని కావలిలోని ఆయన నివాసంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, టంగుటూరు మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సింగరాయకొండ వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, నాయకులు గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి, వాకా బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి లబ్ధిదారులకు అవగాహన

లింగసముద్రం: జగనన్న లే అవుట్‌లలో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు బుధవారం నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శేషుబాబు తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు జగనన్న లేఅవుట్ల లబ్ధిదారులను లే అవుట్ల వద్దకు పిలిపించి గృహాలు నిర్మించుకునేలా అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

కనిగిరి రూరల్: జాతీయ లోక్ అదాలత్ ఈ నెల 13న జరుగుతుందని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్జి మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులను రాజీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి



గర్భిణులకు పండ్లు అందజేస్తున్న వైద్యాధికారులు

గుడ్లూరు: వేసవిలో ఎండలు ఎక్కువగా కాస్తున్నందున గర్భిణులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మి, వైద్యాధికారి మారుతీరావు అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన పథకం కింద స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. బిడ్డలు ఆరోగ్యంగా పుట్టాలంటే పోషక విలువున్న ఆహారం తీసుకోవాలన్నారు. సీహెచ్‌ఓ భాస్కరరావు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



టంగుటూరు గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు తెలిపారు. మంగళవారం విద్యార్థులకు కథలు, మంచి పుస్తకాలు చదివించి, డ్రాయింగ్ కూడా నేర్పించారు. తల్లిదండ్రులు తమ విద్యార్థులను వేసవి విజ్ఞాన శిబిరానికి పంపాలన్నారు.

దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ



వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు అల్పాహారం పంపిణీ చేస్తున్న దాతలు

కందుకూరు అర్బన్: కందుకూరు పట్టణానికి చెందిన చలువాది వెంకట మృదుల వెంకట నాగ నిరివ్యాన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా స్థానిక కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ పుర వీధుల్లో తిరుగుతున్న యాచకులకు, నిరాశ్రయులకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రవ్వా శ్రీనివాసులు, దాతలు చలువాది సుధాకర్, అనూష పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అన్ని వర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి,(కనిగిరి రూరల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. నేరేడుపల్లి సచివాలయ పరిధిలోని పోతవరం గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే బుర్రాకు విన్నవించగా తక్షణ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. నవరత్నాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థద్వార అర్హతే ప్రామాణికంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ ఫలాలను లబ్దిదారులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందచేస్తున్నట్లు చెప్పారు. కరోనా కష్ట కాలంలో సైతం ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత సర్పంచ్ రావి రాజ, రావి గోవిందమ్మ, రావి గంగయ్య, యర్రంరెడ్డి సుబ్బారెడ్డి, పూజల వెంకటేశ్వర్లు, గాలి మురళీ, పల్లా మాల్యాద్రి, పల్లా చినరాములు, జి.బుజ్జి, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, కన్వీనర్ జి.బొర్రారెడ్డి, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ చౌదరి, శీలం సుదర్శన్, ఓకేరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పాలు జయరాంరెడ్డి, పరిమి వెంకట్రావ్, ఎంపీటీసీలు గుంటగాని భాస్కర్, మేకల మాల్యాద్రి, యేరువ నర్సింహ చౌదరి, గుజ్జుల బాలనర్సారెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, పులి రవి, ఉండేల వెంగళ్‌రెడ్డి, పి.రమేష్, అలవల నరసింహారెడ్డి, రేగుల బాలయ్య, శింగయ్య, ఎల్‌డీ కోటిరెడ్డి, ఆదిరెడ్డి, రాములు, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి



ఇమ్మడిచెరువులో పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

వెలిగండ్ల: ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువులో సాయిబాబా దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా మంగళవారం రాత్రి పాల్గొన్నారు. మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ, వెలిగండ్ల జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డిలు బూచేపల్లి వెంకాయమ్మకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఆమె సాయిబాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఎస్‌పురం, హెచ్‌ఎంపాడు, కనిగిరి, పీసీపల్లి, వెలిగండ్ల జెడ్పీటీసీ సభ్యులు మేకల శ్రీనివాసులుయాదవ్, దద్దాల నారాయణయాదవ్, మడతల కస్తూరిరెడ్డి, లక్ష్మీకాంతమ్మ, గుంటక తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి



మాట్లాడుతున్న పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హుసేన్‌రెడ్డి

పామూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా సచివాలయ కన్వీనర్లు ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన సచివాలయ కన్వీనర్లు, మండలంలోని ఎస్సీసంఘం నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉండి ఎవ్వరికైనా సంక్షేమ పథకాలు మంజూరు కాకుంటే సచివాలయ కన్వీనర్లు వలంటీర్లతో మాట్లాడి వెంటనే దరఖాస్తు చేయించాలన్నారు. అదేవిధంగా మండలంలో ఎస్సీలు స్థలాలు లేనివారు, ప్రభుత్వ పథకాలు మంజూరు కాని వారు వెంటనే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం డప్పుకళాకారులకు మంజూరుచేసే పెన్షన్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే ధ్యేయంగా ప్రతికార్యకర్త, నాయకుడు సైనికుల్లా పనిచేయాలన్నారు. కోఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, పార్టీ నాయకులు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, రవికిరణ్‌శర్మ, పాలేటి ప్రేమ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన



ఐశ్వర్యను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

వలేటివారిపాలెం: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు వారి ఇళ్లకు వెళ్లి అభినందించారు. వీరమోసు ఈశ్వర్య 548, నాగసుప్రియ 522 మార్కులు సాధించారు. మంగళవారం వీరమోసు ఐశ్వర్య ఇంటికి వెళ్లి ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

వైఎస్సార్ బీమా పేదలకు వరం



నగదును అందచేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ బీమా పథకం పేదల పాలిట వరం లాంటిదని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం 5వ వార్డులో మరణించిన జి.చెన్నమ్మ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకంలో మంజూరైన రూ.10వేల నగదును మట్టి ఖర్చుల నిమిత్తం అందచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్, వెల్ఫేర్ సెక్రటరీ బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

1156 పొగాకు బేళ్లు కొనుగోలు



టంగుటూరు వేలంలో పాల్గొన్న వ్యాపారులు

కొండపి: స్థానిక పొగాకు వేలంకేంద్రంలో మంగళవారం వ్యాపారులు 1156 బేళ్లను కొనుగోలు చేశారు. వేలంకేంద్రం పరిధిలోని అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాల నుంచి రైతులు 1222 బేళ్లు వేలానికి పెట్టారు. వ్యాపారులు 1156 బేళ్లు కొనుగోలు చేసి వివిధ కారణాలతో 53 బేళ్లు తిరస్కరించారు. అత్యధిక ధర రూ.220, అత్యల్ప ధర రూ.150 పలికి సరాసరి ధర రూ.196.06గా నమోదైందని వేలం నిర్వహణాధికారి ఎస్ రామారావు తెలిపారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో పొగాకు సరాసరి రూ.195.42 పలికింది. ఆలకూరపాడు, పాలేటిపాడు, జయవరం, రావివారిపాలెం, గ్రామాల రైతులు 988 బేళ్లను వేలానికి తీసుకురాగా 944 కొనుగోలు చేసి 44 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.200, కనిష్ట ధర రూ.161, సరాసరి రూ.197.42 పలికింది. వేలంలో 21 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పొదుపు మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఏపీఎం రజనీకుమారి

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళల కోసం అమలుచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలని వైఎస్సార్ కేపీ ఏపీఎం రజనీకుమారి అన్నారు. స్థానిక వైఎస్సాఆర్‌కేపీ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం నూతనంగా రూపొందించిన లోకోస్ యాప్‌పై మండలంలోని వీఓఏలకు శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీయం రజనీకుమారి, ట్రినీలు మాట్లాడుతూ పొదుపు మహిళలు తీసుకున్న రుణాలు, చెల్లింపులు ఇకపై యాప్‌ద్వారా నేరుగా చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని 1340 గ్రూపులకు చెందిన అన్ని వివరాలను త్వరలో వీఓఏలు లోకోస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. సీసీలు వెంకటేశ్వర్లు, దానియేలు, శ్రీనివాసులు, గంగసాని భాస్కర్, ఏట భాగ్యలక్ష్మి, వీఓఏలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కందుకూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 1973–74 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 579 మార్కులు సాధించిన యు.వెంకట లక్ష్మీ స్వాతికి రూ.10 వేలు, 567 మార్కులు సాధించిన ఎస్‌కే.హర్షియాజ్, కె.భవ్యశ్రీలకు ద్వితయ బహుమతి ఇద్దరికి కలిపి రూ.5 వేలు అందజేశారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన కె.గుణశేఖర్‌రెడ్డికి రూ.10వేలు, ద్వితీయ స్థానం సాధించిన పులి భరత్‌కు రూ.5 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సందాని బాషా, మంచిరాజు మురళీ మోహన్‌లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో మంచి స్థాకి ఎదగాలన్నారు. సమాజ సేవలో ముందుండి దేశాభివృద్ధికి పాటుపడుతూ మరిన్ని సహాయ సహకారాలు సమాజానికి అందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు డి.అనూరాధ, ద్వారకారాణి, ఉపాధ్యాయులు ఎం.రమణయ్య, ఎస్.విప్రనారాయణ, కరేటి రాంబాబు, జి.వెంకటేశ్వర్లు, ఎంవీబీ.సరస్వతి, డి.సుధాకర్, పూర్వ విద్యార్థులు ఎం.ఉమామహేశ్వరరావు, యు.సుబ్బారావు, డి.రమేష్, ఇ.సత్యనారాయణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మర్రిపూడి: పురుగు తాగి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి సంఘటన మండలంలోని గుండ్లసముద్రం పంచాయతీ పరిధిలోని ఎస్టీరాజుపాలెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని గుండ్లసముద్రం సచివాలయం పరిధిలోని ఎస్టీ రాజుపాలెం గ్రామానికి చెందిన పొన్నర్సు వెంకటస్వామి (55) ఉన్న ఎకరాల్లో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాడు. అయితే ఏడాది క్రితం భార్య వెంకట రత్తమ్మ అనారోగ్య కారణంగా చనిపోయింది. వారికి కలిగిన నలుగురు సంతానం. అయితే రెండేళ్ల క్రింత ప్రమాదవశాత్తు వెంకటస్వామి కాలు విరిగింది. అనంతరం వారంక్రితం ద్విచక్రవాహనంపై నుంచి ప్రమాదవశాత్తు పడి చేయి విరిగి ఇన్‌ఫెక్షన్ అయింది. వైద్యం చేయించుకునే స్తోమతలేని వెంకటస్వామి దిగులుతో మంచం పాలయ్యాడు. ఈ క్రమంలో వెంకటస్వామి మనస్థాపం చెంది ఈ నెల 7వ తేదీన ఇంట్లో ఉన్న పురుగుమందు సేవించాడు. విషయం తెలుసుకున్న బంధువులు ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వైద్యశాలలో చికిత్సపొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ పి. అంకమ్మరావు తెలిపారు. కుమారుడు రోశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

110 గృహాలు మంజూరు

వలేటివారిపాలెం: నవరత్నాలు పథకంలో భాగంగా మండలానికి 110 గృహాలు మంజూరయ్యాయని హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయ పరిధిలోని అయ్యవారిపల్లి, అమ్మపాలెం, బంగరక్కపాలెం జగనన్న లేఅవుట్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ సుందరమ్మ మాట్లాడుతూ అమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామానికి 81 గృహాలు, అయ్యవారిపల్లి గ్రామానికి 29 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఎంపీడీఓ షేక్ రఫీక్‌అహ్మద్, ఆర్‌ఐ నరసయ్య, సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు యాదవ్, అమ్మపాలెం సర్పంచ్ చెన్నుబోయిన ఓబులుకొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జగనన్నకు చెబుదాం లక్ష్యం

కనిగిరి రూరల్: ప్రజా వినతుల సత్వర పరిష్కారమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్‌మాట్లాడుతూ ఎక్కడా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా 1902కు ఫోన్ చేయాలని సూచించారన్నారు. కలెక్టర్ నుంచి కమిషనర్ వరకు సచివాలయంలోని ఉద్యోగులందరినీ భాగస్వామ్యులను చేస్తూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యారావు తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ రఫీక్‌అహ్మద్ అధ్యక్షత వహించగా ఎంపీపీ పానుగోటి మౌనిక, ఎంపీటీసీ ఇంటూరి భారతి, ఏఓ హేమంత్ భరత్ కుమార్, ఏపీఓ షమీర్‌బాషా, డిజిటల్ అసిస్టెంట్ వర్మ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఇంటూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీడీపీఓ

హనుమంతునిపాడు: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని వెలిగండ్ల ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీఓ సరోజినీ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, మొరవారిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. కేంద్రంలోని స్టాక్ రికార్డులు, చిన్నారులు, బాలింతల హాజరు, గర్భిణుల హాజరు రికార్డులు పరిశీలించారు. కేంద్రంలోని వసతులు పరిశీలించారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.పార్వతి, సూపర్‌వైజర్ షేక్ గౌస్‌నీషా బేగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు



కాటం రాజు విగ్రహావిష్కరణ ప్రాంతంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



గంగమ్మ తల్లి వద్దకు చేరిన బొల్లావులు

- అధిక సంఖ్యలో తరలివస్తున్న బొల్లావులు
- ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం పెద అలవలపాడు పంచాయతీలోని వెంగళాపురంలోగల పాలేటి గంగమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో బుధవారం జరిగే కాటం రాజు విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి భారీ ఏర్పాటు జరుగుతున్నాయి. కాటం రాజు సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగే విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో వేలాదిగా ప్రజలకు పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ దంపతులు పాలేటి గంగమ్మ తల్లికి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు.

కార్యక్రమ వివరాలు:

ఉదయం 6 గంటలకు పొంగళ్లు, 8.30 గంటల నుంచి బొల్లావుల జాతర, 10 గంటలకు కాటం రాజు విగ్రహావిష్కరణ, అనంతరం కాటంరాజు కథ, 10.30 గంటలకు సభ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 12 గంటలకు అన్నదానం, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. పలు ప్రాంతాల నుంచి బొల్లావులు భారీ సంఖ్యలో తరలివస్తున్నాయి. ఈమేరకు కొందరు మంగళవారం రాత్రికే తీసుకొచ్చారు. విగ్రహావిష్కరణ మహోత్సవం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం విద్యుత్ దీప కాంతులతో విరజిల్లుతుంది.



విగ్రహావిష్కరణకు ఏర్పాటు సిద్ధం